మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
శుక్రవారం | 16 | అక్టోబర్ | 2026 | పేజీలు : 10

## పిడిఎస్ రేషన్ పంపిణీ గడువు పొడిగింపు - అక్టోబర్ 17 వరకు అవకాశం



**విశాఖపట్నం , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ):** చౌకధర దుకాణాల ద్వారా పీడీఎస్ నిత్యావసర సరుకుల పంపిణీ గడువును మరో రెండు రోజులు, అనగా అక్టోబర్ 16 మరి యు 17 తేదీల వరకు పొడిగించడం జరిగిం ది. కావున, ఇప్పటివరకు రేషన్ సరుకులు తీసుకోని కార్డుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమకు కేటాయించిన చౌకధర దుకాణాల వద్దకు వెళ్లి రేషన్ సరుకులను తీసుకోవలసిందిగా విశాఖపట్నం డిఎస్ఓ భాస్కర రావు ప్రకటన జారిచేసారు

# నందిగాం మండలంలో టీడీపీలోకి వైసీపీ శ్రేణులు

## మంత్రి అచ్చెన్నాయుడు సమక్షంలో పార్టీలో చేరికలు!

**మొండి రాయివలస పంచాయతీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి సాదర ఆహ్వానం**

**నందిగాం , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో, కూటమి ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై వైకాపా కు చెందిన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు ,నందిగాం మండలం మొండి రాయివలస పంచాయతీ పరిధిలోని పలువురు నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నందిగాం మండలంలోని కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి మంత్రి అచ్చెన్నాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.

2వ పేజీలో



# మహిళల రక్షణ, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

**- గంజాయి నియంత్రణకు ప్రజల సహకారం అవసరం : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్**
**- ఆపరేషన్ త్రిశూల్ లక్ష్యాలపై గిరిజనులకు అవగాహన**



2వ పేజీలో



**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** మహిళల రక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ, గంజాయి నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పిలుపునిచ్చారు. గురువారం గూడెంకొత్తవీధి మండలం

# ఏయూలో కలాం జయంతి వేడుకలు నిర్వహణ

**ఆంధ్రవిశ్వవిద్యాలయం , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న పూర్వ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జాలాది రవి పూల మాలవేసి అంజలి ఘటించారు. కలాం జయంతి వేడుకలను రాజనీతి శాస్త్రం, ప్రభుత్వ పాలనా శాస్త్రం హెచ్ ఓ డి ప్రొఫెసర్ పేటేటి ప్రేమానందం ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాలది రవి మాట్లాడుతూ గతంలో ఏయూ కలాంకు గౌరవ డాక్టరేట్ అందించి



గౌరవిం చిందన్నారు. ఆ విధంగా ఆయన ఏయూకు పూర్వ విద్యార్థిగా నిలచారన్నారు. భారత దేశం గర్వించే శాస్త్రవేత్తలతో ఒకరిగా ఆయన నిలుస్తారన్నారు. భారత దేశ రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంలో



2వ పేజీలో

# మహిళల రక్షణ, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

**ఒకటి తరువాయి**

లో ఆకస్మికంగా పర్యటించిన ఆయన స్థానిక గిరిజనులతో ముచ్చటించి, ప్రజల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ చేపడుతున్న ఆపరేషన్ త్రిశూల్ కార్యక్రమం గురించి వివరించి, దాని లక్ష్యాల సాధనలో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. మహిళల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళలపై వేధింపులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగ నియంత్రణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణ, ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని, చట్టాన్ని గౌరవిస్తూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. అనంతరం మహిళల రక్షణ, రోడ్డు భద్రత, గంజాయి నివారణకు కట్టుబడి ఉంటామని గిరిజనులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజల్లో చైతన్యం పెంపొందించడం ద్వారా సురక్షితమైన సమాజ నిర్మాణానికి కృషి చేయవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఏఎస్పీ మహేంద్ర సిన్హా, జీకేవీధి ఎస్సై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగాం మండలంలో టీడీపీలోకి వైసీపీ శ్రేణులు

**ఒకటి తరువాయి**

**పార్టీలో చేరిన వారి వివరాలు:** పల్ల అంతర్యామి పెద్దింటి సీతయ్య మాదు ధర్మారావు నర్సిపురం కామేసుమండేల వారి ప్రసాదం నేలవు కృష్ణారావు పెంట రామ్మూర్తి పెద్దండి అప్పలస్వామి ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ



సముచిత గౌరవం కల్పిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అజయ్ కుమార్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# ఏయూలో కలాం జయంతి వేడుకలు నిర్వహణ

**ఒకటి తరువాయి**

ఆయన చేసిన కృషి నిరుపమానమన్నారు. ఆచార్య పేటేటి ప్రేమానందం మాట్లాడుతూ డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం కష్టపడి చదువుకుని ఉన్నతంగా ఎదిగారన్నారు. దేశాన్ని అంతరిక్ష, రక్షణ రంగాలలో సమున్నతంగా తీర్చిదిద్దడంలో ఆయన కృషి ఎంతో ఉందన్నారు. దార్శనికతతో అందరితో కలసి పనిచేయడం, నిరాడంబర జీవనం, నిత్యం చిన్నారులను ప్రేరణ కలిగించే ప్రసంగాలతో ఆయన ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. అటువంటి వ్యక్తుల జీవితాల నుంచి యువత స్ఫూర్తిని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రొఫెసర్ పి. అరుణ్ కుమార్, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఐక్యంగా పనిచేయాలి

## వైసీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్



**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు విభేదాలను పక్కనపెట్టి సమన్వయంతో పనిచేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం దామనపల్లి పంచాయతీ అన్నవరం గ్రామంలో పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదేశాల మేరకు పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. గిరిప్రసాద్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో పార్టీ బలపరిచే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల విజయానికి నాయకులంతా ఐక్యంగా కృషి చేయాలని కోరారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన తిరిగి రావాలంటే 2029 సార్వత్రిక ఎన్నికలను లక్ష్యంగా చేసుకొని పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోయిన కుమారి, బొబ్బిలి లక్ష్మణ్, కుందేరి రామకృష్ణ, లోత దేముడు, కంకిపాటి రామారావు, వంతల అరుణ్‌కుమార్, వంతల చంటిబాబు, సాగిన సత్తిబాబు, కంకిపాటి నారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు

## పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్



**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పోలీసు అధికారులకు సూచించారు. గురువారం గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించిన ఆయన ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జీకేవీధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంతోపాటు స్ట్రాంగ్ రూములను పరిశీలించి, అక్కడ చేపట్టిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించే చర్యలను అరికట్టేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో చింతపల్లి ఏఎస్పీ మహేంద్ర సిన్హా, జీకేవీధి ఎస్సై సురేష్, తహసీల్దార్ అన్నాజీరావు, ఎంపీడీవో రమణబాబు తదితరులు పాల్గొన్నారు.



నర్సీపట్నం మున్సిపల్ టిడిపి చైర్ పర్సన్ అభ్యర్థి పేరు ఖరారైంది. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి టిడిపి తరపున చైర్పర్సన్ అభ్యర్థిగా ఎన్నికలలో నిలబడబోతున్నారు. ఆమె శుక్రవారం ఉదయం పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తారు. ఉదయం 9 గంటలకు శ్రీ నూకాంబిక ఆలయంలో పూజల అనంతరం నామినేషన్ వేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి : అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) , నర్సీపట్నం

# స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై విశాఖపట్నం రేంజ్ ఐజీపీ గోపినాథ్ జట్టీ సమీక్ష




**విశాఖపట్నం , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జట్టి, విశాఖపట్నం రేంజ్ పరిధిలోని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, పోలవరం జిల్లా ఎస్పీ కె.చక్రవర్తి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆరు జిల్లాల ఎస్పీలు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నిక లను శాంతి యుతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, చట్టబద్ధం గా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని ఐజీపీ ఎస్పీలను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఎన్నికలకు సంబంధించిన చట్టాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

**ఎన్నికల భద్రతపై ప్రత్యేక దృష్టి:**

ప్రతి జిల్లాలోని పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాలు, భద్రతా అవసరాలు, బందోబస్తు విధులు, శాంతిభద్రతల బాధ్యతలను పరిగణనలోకి తీసుకొని, బయటి జిల్లాల నుంచి ఎంతమంది పోలీస్ సిబ్బందిని సమీకరించాల్సి ఉంటుందో సమగ్రంగా అంచనా వేయాలని ఆదేశించారు. అవసరమైన అదనపు బలగాల వివరాలను ముందుగానే సిద్ధం చేసి, సిబ్బంది కేటాయింపు, విధుల విభజన, బలగాల మోహరింపు, సమన్వయానికి సంబంధించి పక్కా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఎన్నికల సమయంలో పోలీస్ సిబ్బంది కొరత లేకుండా, ప్రతి జిల్లాలో తగినంత బలగాలను అందుబాటులో ఉంచి, ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో హింస, బెదిరింపులు, ఘర్షణలు, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలను నిరోధించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ బలగాలను తగిన విధంగా మోహరించి, రిజర్వ్ బలగాలను అవసరమైన సమయంలో తక్షణమే వినియోగించేలా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. సమస్యాత్మక వ్యక్తులపై నిరంతర నిఘా: హిస్టరీ షీటర్లు, రౌడీ షీటర్లు, పాత మరియు అలవాటైన నేరస్తులు, అల్లర్లకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులు, ఇతర సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారిపై నిరంతర నిఘా ఉంచాలని ఐజీపీ ఆదేశించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి, చట్టప్రకారం అవసరమైన బైండ్ఓవర్ మరియు ఇతర ముందస్తు చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

పెండింగ్‌లో ఉన్న నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, ఎన్నికల నేపథ్యంలో చర్యలు అవసరమైన కేసుల సమీక్ష, నేరస్తులపై పెండింగ్‌లో ఉన్న చట్టపరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

**నేర నియంత్రణ మరియు దర్యాప్తు:**

తీవ్రమైన నేరాలకు పాల్పడే వ్యక్తులు, పాత నేరస్తులు, అలవాటైన నేరస్తులపై ప్రత్యేక దృష్టి సారించి నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఐజీపీ సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నేరస్తులపై చట్టప్రకారం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**శాఖల మధ్య సమన్వయం:**

ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యమయ్యే రెవెన్యూ శాఖ, ఎన్నికల అధికారులు, ఇతర సంబంధిత శాఖలతో నిరంతర సమన్వయం కొనసాగించాలని ఐజీపీ సూచించారు. ముఖ్యమైన నిఘా సమాచారాన్ని తక్షణమే పరస్పరం పంచుకుంటూ, ఏదైనా అవాంఛనీయ పరిస్థితి తలెత్తినప్పుడు వేగంగా స్పందించేలా సమన్వయ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు.

**పోలీస్ సిబ్బంది నిష్పక్షపాత విధులు:**

ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా, రాజకీయ ప్రభావాలకు అతీతంగా, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని ఐజీపీ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి లేదా ఎన్నికలకు సంబంధించిన చట్టాల ఉల్లంఘనలపై తక్షణమే స్పందించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లను ఎస్పీలు స్వయంగా పర్యవేక్షించాలని, పోలీస్ బలగాల మోహరింపు, రిజర్వ్ బలగాల అందుబాటు, సమర్థవంతమైన కమ్యూనికేషన్, నిఘా వ్యవస్థ, వేగవంతమైన స్పందన వ్యవస్థలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఐజీపీ సూచించారు. ఎన్నికల ప్రక్రియతో పాటు సాధారణ శాంతిభద్రతల పరిరక్షణలో కూడా పోలీసులు అప్రమత్తంగా, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వేగంగా స్పందించే విధంగా విధులు నిర్వహించాలని, ప్రజల భద్రతకు ఎలాంటి విఘాతం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఆరు జిల్లాల పోలీస్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు, అమ్మకాలకై ఏఐ ప్లస్ స్మార్ట్ ఫోన్ ప్రణాళికలు




**విశాఖపట్నం , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** ఏఐ ప్లస్ స్మార్ట్ ఫోన్ నిజమైన వినియోగదారుల అభిప్రాయాలను ఉత్పత్తి మరియు సేవా మెరుగుదలల్లో భాగం చేస్తూ తన కస్టమర్ కేంద్రీకృత విధానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. కస్టమర్ సమీక్షలు, రోజువారీ పరికర వినియోగం, అమ్మకాల తర్వాత జరిగే సంప్రదింపుల నుండి లభించిన అంతర్దృష్టులతో, బ్రాండ్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లు, మెరుగైన పరీక్షలు మరియు మరింత వేగంగా స్పందించే కస్టమర్ సపోర్ట్ ద్వారా కెమెరా స్థిరత్వం, కనెక్టివిటీ, పనితీరుకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తోంది. ఈ విధానం కేవలం తన వినియోగదారుల కోసమే కాకుండా, వారితో కలిసి ఉత్పత్తులను నిర్మించాలన ఏఐ ప్లస్ స్మార్ట్ ఫోన్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. తన స్మార్ట్‌ఫోన్ పోర్ట్‌ఫోలియో అంతటా, కస్టమర్లు ఏఐ ప్లస్ స్మార్ట్ ఫోన్ ను దాని డిజైన్, కెమెరా సామర్థ్యాలు, బ్యాటరీ లైఫ్, పనితీరు మరియు ధరకు తగిన విలువ కోసం మెచ్చుకున్నారు. నోవా 2 నియో 5 జీ దాని బ్యాటరీ పనితీరు మరియు సులభ వినియోగానికి సానుకూల స్పందన పొందగా, నోవా 2 పవర్ 5 జీ మొత్తం అనుభవం మరియు డ్యూయల్ టోన్ డిజైన్‌కు, ముఖ్యంగా బ్లూ ఫ్యూజన్ రంగుకు ప్రశంసలు అందుకుంది. నోవా 2 అల్ట్రా 5 జీ ఫోటోగ్రఫీ అనుభవం, పనితీరు మరియు ఆమోఎల్ఈడి డిస్‌ప్లేకు గుర్తింపు పొందింది. అదేవిధంగా, నోవా 2 5 జీ మరియు నోవా 2 ప్రో 5 జీ మొత్తం అనుభవం, విలువ విషయంలో ప్రోత్సాహకరమైన స్పందన పొందగా, ఏఐ ప్లస్ పల్స్ 2 దాని బ్యాటరీ, డిస్‌ప్లే మరియు డిజైన్‌కు మెప్పు పొందింది. సానుకూల సమీక్షలకు అతీతంగా ఏఐ ప్లస్ స్మార్ట్ ఫోన్ మెరుగుపరచాల్సిన అంశాలను గుర్తించి పరిష్కరించడానికి కస్టమర్ల అభిప్రాయాలను చురుగ్గా ఉపయోగిస్తోంది.

# విశాఖ జిల్లా ఎన్నికల పరిశీలకులుగా గీతాంజలి శర్మ నియామకం



**విశాఖపట్నం , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎలక్షన్ అబ్జర్వర్స్ నియామకం జరిగింది .28 మంది ఐఎఎస్ అధికారులను ఎన్నికల పరిశీలకులుగా నియమించారు.విశాఖ జిల్లా ఎన్నికల పరిశీలకులుగా ఏపీ ఫైబర్ నెట్ ఎండీ గీతాంజలి శర్మను నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎటువంటి లోగోలు లేకుండా క్లిప్పింగ్ ఇమేజ్ ఇవ్వండి

# శ్యామ్ మెటాలిక్స్ ఆధ్వర్యంలో 'శక్తి ఏక్, రూప్ అనేక్' శక్తి రూపాలను చాటిచెప్పేలా విశిష్టంగా దుర్గాపూజ




**విశాఖపట్నం , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ):** దుర్గాపూజ సందర్భంగా శ్యామ్ మెటాలిక్స్ సంస్థ కోల్‌కతాలో 'శక్తి ఏక్, రూప్ అనేక్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. బెంగాల్ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించడంతోపాటు ప్రజల్లో ఆశను నింపడం, మధుర జ్ఞాపకాలను పంచుకోవడం, సమాజానికి సేవలందించే వారికి అండగా నిలవడం లక్ష్యంగా శ్యామ్ మెటాలిక్స్ సంస్థ ప్రధాన విలువలైన శక్తి, భద్రత, మానవీయతను ప్రతిబింబించేలా వివిధ కార్యక్రమాలను రూపొందించింది. ఇందులో భాగంగా శక్తికి ఉన్న విభిన్న రూపాలను చాటిచెప్పేలా 'ఉమ్మీద్' (ఆశ), 'యాదే' (జ్ఞాపకాలు), 'సుకూన్' (సంరక్షణ)లకు ప్రాధాన్యమిచ్చింది. ప్రజల కలలను సాకారం చేయడం, బెంగాల్ కళలు, సంస్కృతిని ప్రోత్సహించడం, నగర భద్రత కోసం నిరంతరం శ్రమించే పోలీసు సిబ్బందిని గౌరవించడం ద్వారా శక్తికి ఉన్న విభిన్న రూపాలను చాటిచెప్పనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా సెల్ (ఎస్ఈఎల్) టైగర్ టిఎంటి బార్లతో 'వాల్ ఆఫ్ శక్తి'ని ఏర్పాటు చేశారు. దీనిపై అమ్మవారి దుర్గాదేవి రూపాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. దీన్ని సందర్శించే వారు తమ కోరికలను ఈ గోడపై రాసే అవకాశం కల్పించారు. సందర్శకులు రాసిన కోరికల్లో ఎంపిక చేసిన వాటిని నెరవేర్చేందుకు శ్యామ్ మెటాలిక్స్ సంస్థ ముందుకొస్తోంది. 'సప్నే పూరే హోంగే' (కలలు సాకారమవుతాయి) అనే సందేశంతో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి చేయూతనివ్వాలని సంస్థ భావిస్తోంది. అదేవిధంగా, బెంగాల్ సంస్కృతిని చాటిచెప్పేలా 'శక్తి టన్నెల్'ను కూడా ఏర్పాటు చేస్తోంది. ఇది దుర్గాపూజకు వచ్చే భక్తులకు ప్రత్యేక అనుభూతిని అందిస్తుంది. బెంగాల్ కళలు, సంస్కృతి, దుర్గాపూజ వైభవాన్ని ప్రతిబింబించేలా దీన్ని రూపొందించారు. ఆకర్షణీయమైన దృశ్యాలు, సెల్ఫీలు దిగేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు ఇందులో ఉంటాయి. ఇదే క్రమంలో బెంగాల్ పోలీసులకు అండగా 'శక్తి బూత్'లను శ్యామ్ మెటాలిక్స్ ఏర్పాటు చేస్తోంది. దుర్గాపూజ సమయంలో కోల్‌కతా నగరంలో శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న బెంగాల్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. 'శక్తి బూత్' పేరుతో పోలీసుల కోసం విశ్రాంతి కేంద్రాలను ఏర్పాటు చేయనుంది. పండుగ సమయంలో తీవ్రమైన విధుల ఒత్తిడికి గురయ్యే పోలీసు సిబ్బందికి కొంత ఉపశమనం కలిగించడమే ఈ కేంద్రాల లక్ష్యం. కోల్‌కతాలోని ప్రధాన పూజా కేంద్రాలైన ముదియాలి క్లబ్, న్యూ టౌన్ సార్వజనిన్ దుర్గోత్సవ సమితి, తాలా బరోవారీ దుర్గోత్సవ సమితి వద్ద ఈ మూడు ప్రధాన ఆకర్షణలను ఏర్పాటు చేయనున్నారు. వీటితోపాటు బెంగాల్‌లోని 30 దుర్గాపూజా మండపాల వద్ద 'శక్తి బూత్'లను ఏర్పాటు చేయనున్నారు. ఈ విషయంపై శ్యామ్ మెటాలిక్స్ కార్పొరేట్ వ్యవహారాలు, సామాజిక బాధ్యతల విభాగం డైరెక్టర్ సుమిత్ చక్రవర్తి వివరాలు వెల్లడించారు.

## తత్కాల్ ఎన్పీఎస్ ద్వారా భీమ్ పేమెంట్స్ యాప్‌లో ఎన్పీఎస్ ఖాతా



**విశాఖపట్నం , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ):** భీమ్ పేమెంట్స్ యాప్ లో తత్కాల్ ఎన్పీఎస్ ద్వారా ఎన్పీఎస్ ఖాతాను అందుబాటులోకి తీసుకు వచ్చినట్టు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసిఐ) భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ ( ఎన్బీఎస్ఎల్) ప్రకటించింది. సందర్భంగా ఎన్బీఎస్ఎల్ డైరెక్టర్ లలితా నటరాజ్ మాట్లాడుతూ పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) ప్రవేశపెట్టిన తత్కాల్ ఎన్పీఎస్ ద్వారా వినియోగదారులు బ్యాంకు శాఖను సందర్శించకుండా లేదా కొత్త పత్రాలను సమర్పించకుండా, కేవలం మూడు దశల్లో యాప్ ద్వారా నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్పీఎస్) ఖాతాను తెరవవచ్చునని చెప్పారు. ఇప్పటికే బ్యాంకు ద్వారా ధృవీకరించబడిన కేవైసీ వివరాలను ఉపయోగించి ఖాతా ప్రారంభ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. వినియోగదారులు తమ పుట్టిన తేదీని నమోదు చేసి, అర్హత కలిగిన బ్యాంకు ఖాతాను ఎంచుకుని, యూపీఐ ద్వారా తమ తొలి ఎన్పీఎస్ చందాను చెల్లించాలని తెలిపారు. ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ), హెచ్డిఎఫ్సీ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఇండస్ఇండ్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఖాతాదారులకు భీమ్ యాప్‌లో 'తత్కాల్ ఎన్పీఎస్ సదుపాయం అందుబాటులో ఉంటుందని చెప్పారు. తదుపరి దశల్లో మరిన్ని బ్యాంకులను ఈ సదుపాయంలో చేర్చనున్నట్లు తెలిపారు. వందల మిలియన్ల మంది భారతీయులకు యూపీఐ ఇప్పటికే రోజువారీ ఆర్థిక కార్యకలాపాల్లో భాగంగా మారింది. ఇప్పుడు ఎన్పీఎస్ వంటి సేవలను ప్రజలకు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడం తదుపరి అవకాశం అన్నారు. భీమ్ లోని తత్కాల్ ఎన్పీఎస్ అర్హత కలిగిన వినియోగ దారులు నేరుగా యూపీఐ యాప్ ద్వారా ఎన్పీఎస్ ఖాతాను తెరవడానికి అవకాశం కల్పించడం ద్వారా, ప్రారంభ దశలో ఎదురయ్యే ప్రధాన అడ్డంకిని తొలగిస్తుంది అని చెప్పారు. ఈ సందర్భంగా పీఎఫ్ఆర్డీఏ ఛైర్‌పర్సన్ ఎస్. రామన్ మాట్లాడుతూ"భారతదేశంలో చెల్లింపులు చేసే విధానాన్ని యూపీఐ మార్చివేసింది. అదే విధంగా, పదవీ విరమణ కోసం భారతదేశం సిద్ధమయ్యే విధానాన్ని 'తత్కాల్ ఎన్పీఎస్ మార్చగలదని, ఎన్పీసిఐ బ్యాంకులు, యూపీఐ యాప్‌లతో మా భాగస్వామ్యం ద్వారా అర్హత కలిగిన ఏ పౌరుడైనా కేవలం మూడు క్లిక్‌లతో పెన్షన్ ఖాతాను ప్రారంభించవచ్చు అని చెప్పారు.

## ఎన్నికల నిబంధనలపై నేడు సమావేశం

**రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రతినిధులు హాజరుకావాలి: ఎంపీడీవో రమణబాబు**



**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ):** ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాల అమలుపై చర్చించేందుకు నేడు గూడెంకొత్తవీధి ఎంపీడీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో రమణబాబు తెలిపారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, సంబంధిత ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన సూచించారు. ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించడం, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై చర్చించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

## మంగవరంలో సిఐ వినోద్ బాబు "పల్లె నిద్ర" కార్యక్రమం

**శాంతిభద్రతలపై గ్రామస్థులకు అవగాహన**



**పాయకరావుపేట , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ):** మండలంలోని మంగవరంలో గురువారం సిఐ ఎం వినోద్ బాబు తమ సిబ్బందితో కలిసి "పల్లె నిద్ర" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు ప్రజా సంబంధాలు, శాంతిభద్రతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ వినోద్ బాబు మాట్లాడుతూ... గంజాయి నిర్మూలన, మహిళల భద్రత, నేరాల నివారణ మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ వంటి పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. గంజాయి సేవనం, అక్రమ రవాణా వల్ల కలిగే వ్యక్తిగత, సామాజిక నష్టాలు మరియు చట్టపరమైన పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు, గంజాయి విక్రయాలు లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన కార్యకలాపాలు గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి, మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసులకు సహకరించాలని సూచించారు. మహిళల భద్రత, వారికి కల్పించబడిన చట్టపరమైన రక్షణలు మరియు అత్యవసర హెల్ప్‌లైన్ సేవలపై అవగాహన కల్పించారు. వేధింపులు, గృహహింస తదితర ఘటనలు చోటుచేసుకున్నప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మంగవరం సున్నితమైన గ్రామంగా గుర్తించబడిన నేపథ్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి వివాదాలు, ఘర్షణలు మరియు శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా జరిగేలా గ్రామ ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికలకు సంబంధించిన ఏవైనా సమస్యలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు శాంతిభద్రతలు, ప్రజా భద్రత మరియు గ్రామంలో ప్రశాంత వాతావరణం పరిరక్షణలో పోలీసులకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జె పురుషోత్తం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై విశాఖపట్నం రేంజ్ ఐజీపీ సమీక్ష






**విశాఖపట్నం , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ విశాఖపట్నం రేంజ్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, ఐపీఎస్, పోలవరం జిల్లా ఎస్పీ కె.చక్రవర్తి, ఐపీఎస్, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్, విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపీఎస్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి, ఐపీఎస్, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర్ రెడ్డి, ఐపీఎస్‌లతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆరు జిల్లాల ఎస్పీలు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, చట్టబద్ధంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని ఐజీపీ ఎస్పీలను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఎన్నికలకు సంబంధించిన చట్టాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

**ఎన్నికల భద్రతపై ప్రత్యేక దృష్టి:**

ప్రతి జిల్లాలోని పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాలు, భద్రతా అవసరాలు, బందోబస్తు విధులు, శాంతిభద్రతల బాధ్యతలను పరిగణనలోకి తీసుకొని, బయటి జిల్లాల నుంచి ఎంతమంది పోలీస్ సిబ్బందిని సమీకరించాల్సి ఉంటుందో సమగ్రంగా అంచనా వేయాలని ఆదేశించారు. అవసరమైన అదనపు బలగాల వివరాలను ముందుగానే సిద్ధం చేసి, సిబ్బంది కేటాయింపు, విధుల విభజన, బలగాల మోహరింపు, సమన్వయానికి సంబంధించి పక్కా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఎన్నికల సమయంలో పోలీస్ సిబ్బంది కొరత లేకుండా, ప్రతి జిల్లాలో తగినంత బలగాలను అందుబాటులో ఉంచి, ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో హింస, బెదిరింపులు, ఘర్షణలు, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలను నిరోధించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ బలగాలను తగిన విధంగా మోహరించి, రిజర్వ్ బలగాలను అవసరమైన సమయంలో తక్షణమే వినియోగించేలా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. సమస్యాత్మక వ్యక్తులపై నిరంతర నిఘా: హిస్టరీ షీటర్లు, రౌడీ షీటర్లు, పాత మరియు అలవాటైన నేరస్తులు, అల్లర్లకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులు, ఇతర సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారిపై నిరంతర నిఘా ఉంచాలని ఐజీపీ ఆదేశించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి, చట్టప్రకారం అవసరమైన బైండ్‌ఓవర్ మరియు ఇతర ముందస్తు చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, ఎన్నికల నేపథ్యంలో చర్యలు అవసరమైన కేసుల సమీక్ష, నేరస్తులపై పెండింగ్‌లో ఉన్న చట్టపరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

**నేర నియంత్రణ మరియు దర్యాప్తు:**

తీవ్రమైన నేరాలకు పాల్పడే వ్యక్తులు, పాత నేరస్తులు, అలవాటైన నేరస్తులపై ప్రత్యేక దృష్టి సారించి నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఐజీపీ సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నేరస్తులపై చట్టప్రకారం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**శాఖల మధ్య సమన్వయం:**

ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యమయ్యే రెవెన్యూ శాఖ, ఎన్నికల అధికారులు, ఇతర సంబంధిత శాఖలతో నిరంతర సమన్వయం కొనసాగించాలని ఐజీపీ సూచించారు. ముఖ్యమైన నిఘా సమాచారాన్ని తక్షణమే పరస్పరం పంచుకుంటూ, ఏదైనా అవాంఛనీయ పరిస్థితి తలెత్తినప్పుడు వేగంగా స్పందించేలా సమన్వయ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు.

**పోలీస్ సిబ్బంది నిష్పక్షపాత విధులు:**

ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా, రాజకీయ ప్రభావాలకు అతీతంగా, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని ఐజీపీ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి లేదా ఎన్నికలకు సంబంధించిన చట్టాల ఉల్లంఘనలపై తక్షణమే స్పందించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లను ఎస్పీలు స్వయంగా పర్యవేక్షించాలని, పోలీస్ బలగాల మోహరింపు, రిజర్వ్ బలగాల అందుబాటు, సమర్థవంతమైన కమ్యూనికేషన్, నిఘా వ్యవస్థ, వేగవంతమైన స్పందన వ్యవస్థలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఐజీపీ సూచించారు. ఎన్నికల ప్రక్రియతో పాటు సాధారణ శాంతిభద్రతల పరిరక్షణలో కూడా పోలీసులు అప్రమత్తంగా, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వేగంగా స్పందించే విధంగా విధులు నిర్వహించాలని, ప్రజల భద్రతకు ఎలాంటి విఘాతం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఆరు జిల్లాల పోలీస్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## జీవీఎంసీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలి : ఏసీపీ వై. శ్రీనివాసరావు



**విశాఖపట్నం , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** జీవీఎంసీ స్థానిక ఎన్నికల నేపథ్యంలో అక్టోబర్ 16, 17, 18 తేదీలలో నామినేషన్ల దాఖలు సందర్భంగా అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని విశాఖపట్నం సిటీ పోలీస్ సౌత్ సబ్ డివిజన్ ఏసీపీ వై. శ్రీనివాసరావు సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ర్యాలీలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. గుంపులుగా గుమిగూడడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడరాదని సూచించారు. ఎన్నికల ప్రచార ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, మైకుల వినియోగానికి సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతులు పొందాలని, అనుమతించిన సమయం, ప్రదేశం, షరతులను పాటించాలని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, అక్రమ నగదు పంపిణీ, ఇతర ప్రలోభాలపై నిఘా కోసం ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఎంసీసీ టీమ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్(చెక్ పోస్టులు) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రచార అనుమతుల కోసం సంబంధిత సింగిల్ విండో సిస్టమ్ అధికారులను సంప్రదించాలని సూచించారు. 1.గాజువాక జోన్: హెచ్‌డీటీ / తహసీల్దార్ ఆఫీసు, ములగాడ – ఐ.రమ, ఫోన్: 9885995195. 2.అగనంపూడి జోన్: హెచ్‌డీటీ / తహసీల్దార్ ఆఫీసు, పెదగంట్యాడ – కిషోర్ కుమార్, ఫోన్: 9292002341 . ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని సౌత్ ఏసీపీ కోరారు. ఈ సమావేశంలో గాజువాక సీఐ వాసు నాయుడు, దువ్వాడ సీఐ గణేష్ పాల్గొన్నారు.

## గంటా తో సురేంద్ర భేటీ



**అనకాపల్లి , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుని వారి స్వగృహంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ – భీమిలి నియోజకవర్గం టీడీపీ పార్టీ పరిశీలకులు మళ్ళ సురేంద్ర మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. జీవీఎంసీ ఎన్నికలులో కూటమి పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసే అభ్యర్థుల గురించి చర్చించారు. అలాగే ఎన్నికల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు

# సుగంధ ద్రవ్యాల సాగు, నాణ్యత, విలువ ఆధారిత ఉత్పత్తులపై రైతులకు అవగాహన కార్యక్రమం




**పాడేరు , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో రైతులకు సుగంధ ద్రవ్యాల సాగు, పంటల నాణ్యత ప్రమాణాలు, పంటకోత అనంతర యాజమాన్య పద్ధతులు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. సుగంధ ద్రవ్యాల సాగు ద్వారా రైతుల ఆదాయాన్ని పెంపొందించడం, నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా మెరుగైన మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంచి వ్యవసాయ పద్ధతులు , మంచి పరిశుభ్రత పద్ధతులు , మంచి నిల్వ పద్ధతులు పాటించాల్సిన ఆవశ్యకతను వివరించారు. పంటల నాణ్యతను కాపాడుకోవడం, ఉత్పత్తుల నిల్వలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం, పంటకోత అనంతర నిర్వహణ ద్వారా నష్టాలను తగ్గించుకోవడంపై రైతులకు అవగాహన కల్పించారు. సుగంధ ద్రవ్యాల సాగుతో పాటు పంటకోత అనంతర నిర్వహణ, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వంటి అంశాలపై నిపుణులు వివరించారు. రైతులు పండించిన ఉత్పత్తులకు మెరుగైన ధరలు లభించేలా నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎం. శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.బి.ఎస్. నందు, కృషి విజ్ఞాన కేంద్రం , కందంపూడికి చెందిన డాక్టర్ ఎన్. రాజ్‌కుమార్, శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. సాహితి బాబు, వ్యవసాయ ఇంజినీర్ ఈ. పి. బాబు తదితరులు రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎం. శ్రీధర్ మాట్లాడుతూ, రైతులు రైజ్డ్ బెడ్ విధానంలో సాగు చేయడం, పంటల నిర్వహణలో ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.బి.ఎస్. నందు రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందించే సేవలు, రైతు సేవా కేంద్రాలు, సాంకేతిక సలహాల వినియోగంపై వివరించారు. కాఫీ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఎస్. మురళీధర మాట్లాడుతూ, గిరిజన రైతులు కాఫీతో పాటు ఇతర అంతర పంటల సాగును ప్రోత్సహించుకోవడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని వివరించారు. మసాలా దినుసుల సాగు, నాణ్యమైన ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. MTAG Industries Pvt. Ltd.కు చెందిన ప్రతినిధులు కూడా సుగంధ ద్రవ్యాల సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఎగుమతులకు అవసరమైన నాణ్యత ప్రమాణాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో స్పైసెస్ బోర్డు సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ బి. కళ్యాణి, వ్యవసాయ, ఉద్యానశాఖ అధికా రులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, పాడేరు, హుకుంపేట, జి. మాడుగుల మండలాలకు చెందిన రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో ఉత్తమ క్షేత్రస్థాయి అధికారిణిగా ఢిల్లీలో అవార్డు అందుకున్న పైలా సత్యవేణి



**పాయకరావుపేట , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** ప్రపంచ మహిళా రైతు దినోత్సవం సందర్భంగా గురువారం ఢిల్లీలో మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యవసాయ రంగంలో ఉత్తమ సేవలందించినందుకుగానూ ఉత్తమ క్షేత్రస్థాయి అధికారిణిగా పైలా సత్యవేణి అవార్డు అందుకున్నారు. సత్యవేణి ప్రస్తుతం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ), విశాఖపట్నం జిల్లా పాయకరావుపేట బ్లాక్ అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజరుగా విధులు నిర్వహిస్తున్నారు. గత 12 ఏళ్లుగా ఆత్మ పథకంలో పాయకరావుపేట డివిజన్లో సేవలు అందిస్తున్నారు. ఆత్మ పథకంలో భాగంగా ప్రదర్శన క్షేత్రాలు, ట్రైనింగులు, ఉత్తమ క్షేత్రస్థాయి సేవలు అనగా సాంకేతిక పరిజ్ఞానం, రైతు సంఘాలు, రైతు అనుకూల వ్యవసాయ పథకాల ప్రణాళికలు మరియు విజ్ఞాన యాత్రలు చేపట్టారు. అంతర్జాతీయ మహిళా రైతు దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో ఉత్తమ క్షేత్రస్థాయి మహిళా అధికారిణిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సహోద్యోగులు సత్యవేణిని అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థిగా ప్రియాంక దండి దరఖాస్తు

**విశాఖ , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** విశాఖ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రియాంక దండి కాంగ్రెస్ పార్టీ జీవీఎంసీ మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించమని పార్టీ నాయకత్వానికి దరఖాస్తు సమర్పించారు, నన్ను మేయర్ అభ్యర్థిగా ఎంపిక చేస్తే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం విశాఖకు చేసిన అభివృద్ధిని వివరించి, మోదీ తో జత కట్టిన పార్టీలకు బుద్ధి చెప్పి ప్రజలు కాంగ్రెస్ కి పట్టం కట్టేలా కృషి చేస్తానని, జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి మేనిఫెస్టో ద్వారా ప్రజల ముందు ఉంచుతానని ప్రియాంక తెలిపారు. ఆమెతో



పాటు తూర్పు నియోజకవర్గం నుండి ఈగల మోహన్ సాయి, పర్వీన్ ఖాన్, చింతపల్లి వెంకటేష్, గుర్రం కనకరావు,ఓలిశెట్టి స్వప్న, ఎం అరుణ కుమారి, ఇసంపల్లి రఘురాజా కార్పొరేటర్ అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసుకున్నారు.

# విజయాలకు మారుపేరు విజయదశమి



**విశాఖపట్నం , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఈ నెల 18న ఆదివారం వర్కింగ్ జర్నలిస్టుల దసరా సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షుడు పి. నారాయణ లు తెలిపారు.గురువారం జగదంబ జంక్షన్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో దసరా సంబరాల ఏర్పాట్లతో పాటు జర్నలిస్టు పెండింగ్ సమస్యలకు సంబంధించిన పలు అంశాలపై కార్యవర్గ సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు, పి. నారాయణ లు మాట్లాడుతూ 18న ఉదయం 9 గంటలకు జగదాంబ జంక్షన్ పూర్ణ మార్కెట్ మధ్యలో ఉన్న శ్రీ క్రాంతి థియేటర్ లో అల్పాహారంతో దసరా సంబరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అనంతరం దుర్గాదేవి అమ్మవార్ల వేషధారణ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి నెలకొంటుందన్నారు. జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు చీరలు, సభ్యులందరికీ స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు పిల్లలకు ప్రత్యేక బహుమతులు అందజేస్తామని తెలిపారు. అనంతరం కమ్మని విందు భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విజయాలకు మారుపేరు విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా వేడుకల్లో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వీరు కోరారు. విజయదశమి పర్వదినం విజయాలకు మారుపేరుగా నిలుస్తుంది అని గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు.. ఈ సమావేశంలో ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి జి. శ్రీనివాస్ రావు,ఆర్గనైజర్ సెక్రటరీ డి రవికుమార్,ఉపాధ్యక్షులు ఎన్ రామకృష్ణ, విశాఖ ఫోటో జర్నలిస్టుల పాల్గొన్నారు

# కామాక్షి దేవి ఆలయంలో ఆకట్టుకున్న హరికథ



**అనకాపల్లి , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** నిదానదొడ్డి లోయున్న శ్రీ కామాక్షి ఆలయంలో నవరాత్రి మహోత్సవాలు లో భాగంగా గురువారం అమ్మవారు భక్తులకు శ్రీ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద స్వర్ణ హస్త కంకణ సన్మాన గ్రహీత సప్పాభారతి భగవతారిణి చే శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి జీవిత చరిత్ర హరికథ గానం భక్తులను ఆకట్టుకుంది ఈ కార్యక్రమం లో. పట్టణ సంఘం అధ్యక్షులు పొన్నాడ వెంకట సత్యనరసింహ ఆచారి (పెదబాబు), ప్రధాన కార్యదర్శి యండపల్లి మోహన్ బ్రహ్మాజీ, కోశాధికారి కిల్లాడ శ్రీనివాసరావు,, పట్టణ కార్పెంటర్ సంఘం అధ్యక్షుడు కోరుకొండ వెంకటరావు, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల వేళ నాలుగు పార్టీల్లో టికెట్ల సందడి!

## - అభ్యర్థుల ఎంపికపై ఆశావహుల్లో ఉత్కంఠ..ఎవరికి అవకాశం దక్కుతుందోనని ఎదురుచూపులు!
## - టికెట్ ఎవరికి? ప్రజల మద్దతు ఎటువైపు? జీకేవీధిలో ఆసక్తికరంగా మారిన రాజకీయ సమీకరణాలు

**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పరిణామాలు వేగం పుంజుకోవడంతో ప్రధాన రాజకీయ పార్టీలైన తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీల్లో ఆశావహుల కదలికలు పెరుగుతున్నాయి. మండలంలోని గ్రామాలు, పంచాయతీలు, మండల పరిధిలోని స్థానిక సంస్థల స్థానాలను దక్కించుకోవాలనే లక్ష్యంతో ఆయా పార్టీల నాయకులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు స్థానికంగా చర్చ సాగుతోంది. అయితే పార్టీ టికెట్ ఎవరికి దక్కుతుంది? అధిష్ఠానం ఎవరికి ప్రాధాన్యత ఇస్తుంది? ప్రజలు ఎవరిని ఆదరిస్తారు? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

### నాలుగు పార్టీల్లో ఆశావహుల సందడి

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న నాయకులు తమ తమ పార్టీల్లో టికెట్ల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ప్రజల్లో తమకున్న పరిచయాలు, గతంలో చేసిన సేవలు, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న తీరు, స్థానికంగా ఉన్న అనుచరగణం వంటి అంశాలను ప్రస్తావిస్తూ కొందరు ఆశావహులు తమ అభ్యర్థిత్వానికి మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మరికొందరు పార్టీ ముఖ్య నాయకులతో సంప్రదింపులు జరుపుతూ తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నట్లు సమాచారం. అయితే ఆయా పార్టీల నుంచి అధికారికంగా అభ్యర్థుల పేర్లు ఖరారు అయ్యే వరకు ఎవరికి టికెట్ దక్కుతుందనే అంశంపై స్పష్టత వచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

### టికెట్ ఎవరికి దక్కుతుందోనని సందిగ్ధంలో నాయకులు!

టికెట్ ఆశిస్తున్న నాయకుల్లో ప్రస్తుతం ఉత్కంఠ నెలకొన్నట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఒకవైపు తమకే అవకాశం వస్తుందనే ఆశతో కొందరు నాయకులు ముందుకు సాగుతుండగా, మరోవైపు పార్టీ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని మరికొందరు ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది. ఒకే స్థానానికి పలువురు ఆశావహులు పోటీపడే పరిస్థితులు ఉంటే అభ్యర్థుల ఎంపిక పార్టీలకు కీలకంగా మారనుంది. పార్టీ కోసం పనిచేసిన సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తారా? యువ నాయకులకు అవకాశం కల్పిస్తారా? స్థానికంగా ప్రజాదరణ ఉన్నవారికి టికెట్ కేటాయిస్తారా? లేక గెలుపు అవకాశాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకుంటారా? అన్న అంశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.







### అభ్యర్థుల ఎంపికే పార్టీలకు కీలక పరీక్ష!

స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక కీలక పాత్ర పోషించనుంది. పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేస్తున్న నాయకులు, గ్రామస్థాయిలో ప్రజలతో సంబంధాలు కలిగినవారు, స్థానిక సమస్యలపై స్పందించే నాయకులు, ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న కొత్త ముఖాలు టికెట్ కోసం ప్రయత్నిస్తుండటంతో పార్టీలకు అభ్యర్థుల ఎంపిక సవాలుగా మారే అవకాశం ఉంది. ఆశావహుల్లో ఒకరికి అవకాశం కల్పిస్తే మిగిలినవారు ఎలా స్పందిస్తారు? టికెట్ దక్కని నాయకులు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటారా? లేక ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తారా? అన్నది కూడా స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ పరిణామాలపై ఆయా పార్టీల నుంచి అధికారిక ప్రకటనలు వెలువడాల్సి ఉంది.

### ప్రజల ఆదరణ ఎవరికి? గ్రామాల్లో ఆసక్తికర చర్చ

పార్టీల్లో టికెట్ల కోసం ప్రయత్నాలు కొనసాగుతుండగా, మరోవైపు గ్రామాల్లో ప్రజల మధ్య కూడా ఎన్నికలపై చర్చ మొదలైంది. తమ గ్రామ సమస్యలను పరిష్కరించగలిగే నాయకుడు ఎవరు? ప్రజలకు అందుబాటులో ఉండే అభ్యర్థి ఎవరు? స్థానిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తి ఎవరు? అన్న అంశాల ఆధారంగా ఓటర్లు అభ్యర్థులను బేరీజు వేసుకునే అవకాశం ఉంది. రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి, గిరిజన ప్రాంతాల అభివృద్ధి వంటి స్థానిక సమస్యలు ఎన్నికల చర్చల్లో ప్రాధాన్యత సంతరించుకునే అవకాశం ఉంది. అయితే ప్రజల ఆదరణ ఏ పార్టీకి, ఏ అభ్యర్థికి లభిస్తుందనే విషయాన్ని ఇప్పుడే అంచనా వేయడం సాధ్యం కాదు. అభ్యర్థుల ప్రకటన, వారి ప్రచారం, ప్రజల ముందుకు తీసుకువచ్చే అంశాల ఆధారంగా ఎన్నికల వాతావరణం మరింత స్పష్టమయ్యే అవకాశం ఉంది.

### అధికారిక ప్రకటనల కోసం ఎదురుచూపులు

ప్రస్తుతం గూడెంకొత్తవీధి మండలంలో నాలుగు ప్రధాన పార్టీల రాజకీయ కదలికలు, ఆశావహుల ప్రయత్నాలు, అభ్యర్థుల ఎంపికపై చర్చలు స్థానికంగా ఆసక్తిని పెంచుతున్నాయి. పార్టీ నాయకత్వాలు ఎవరికి అవకాశం కల్పిస్తాయనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. అధికారిక అభ్యర్థుల జాబితాలు వెలువడిన తర్వాత రాజకీయ సమీకరణాలు ఎలా మారతాయి? టికెట్ దక్కినవారికి పార్టీ శ్రేణుల నుంచి ఎలాంటి మద్దతు లభిస్తుంది? ప్రజలు ఎలాంటి అభ్యర్థులను ఆదరిస్తారు? అన్నది వేచి చూడాల్సిందే. మొత్తంగా గూడెంకొత్తవీధి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలవడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొనగా, రాబోయే రోజుల్లో పరిణామాలు మరింత ఆసక్తికరంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

# ఉద్దానంలో క్యారమ్స్‌కు పూర్వవైభవం

**వేణుగోపాలరావు స్ఫూర్తితో నియోజకవర్గ స్థాయి పోటీలు..విజేతలుగా ప్రగడపుట్టుగ క్రీడాకారులు**



**కవిటి , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ):** క్రీడాకారులను తీర్చిదిద్ది, వారి ప్రతిభకు పదును పెట్టడంలో ఉద్దానం ప్రాంతం ఎప్పుడూ ముందుంటుందని జిల్లా క్యారమ్స్ ఉపాధ్యక్షుడు పూడి నేతాజీ అన్నారు. ఒకప్పుడు క్యారమ్స్ ఆటకు కేంద్రంగా నిలిచిన ఈ ప్రాంతంలో ఎందరో క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించడానికి కీర్తిశేషులు బెందాళం వేణుగోపాలరావు చేసిన కృషి ఎంతో ఉందని గుర్తుచేశారు. ఆయన చూపిన మార్గం నేటికీ యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తోందని అన్నారు. కవిటి మండలం రామయ్యపుట్టుగలో కీర్తిశేషులు బెందాళం వేణుగోపాలరావు స్మారకార్థం, బొరివంక గ్రామానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు గిరిధర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మూడు రోజులపాటు నియోజకవర్గ స్థాయి క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో 20 మందికి పైగా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.పోటీల ప్రారంభంలో గిరిధర్ జన్మదిన వేడుకలను నిర్వహించి, సీనియర్ క్రీడాకారుల చేతుల మీదుగా ఆయనను సన్మానించారు. అనంతరం రాష్ట్రస్థాయి క్రీడాకారులు లమ్మత హరిప్రియ, బార్ల ఢిల్లీ రావులను ఘనంగా సత్కరించారు.



ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు గతంలో క్యారమ్స్ ఆటలో తాము నేర్చుకున్న మెళకువలను, సాధించిన విజయాలను గుర్తుచేసుకున్నారు.గిరిధర్ మాట్లాడుతూ.. ఉద్దానం ప్రాంతానికి క్యారమ్స్ ఆటను పరిచయం చేసి, ఎంతోమంది క్రీడాకారులకు శిక్షణనిచ్చిన వ్యక్తి బెందాళం వేణుగోపాలరావు అని అన్నారు. ఆయన వద్ద ఆటలోని మెళకువలు నేర్చుకున్న పలువురు క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించారని గుర్తుచేశారు. ఈ ప్రాంతంలో క్రీడాకారులు ఎదగడానికి ఆయన చూపిన మార్గమే ప్రధాన కారణమన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా ఆయన ఇంటి వద్దనే స్మారక పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. వ్యక్తిగత వేడుకను క్రీడాకారుల సమాగమంగా మార్చడం ద్వారా గురువును స్మరించుకోవడంతోపాటు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు.

**సింగిల్స్ విభాగం:**

ప్రథమ స్థానం బల్లెడ సతీష్ (ప్రగడపుట్టుగ),ద్వితీయ స్థానం,బల్లెడ శాంతారాం (ప్రగడపుట్టుగ) తృతీయ స్థానం,మాదిన కరుణబాబు (ప్రగడపుట్టుగ),డబుల్స్ విభాగంలో ప్రథమ స్థానం: బల్లెడ సతీష్, బల్లెడ శాంతారాం (ప్రగడపుట్టుగ),ద్వితీయ స్థానం: మాదిన కరుణబాబు, ప్రవీణ్ (ప్రగడపుట్టుగ), తృతీయ స్థానం,వెంకటరమణ, మోహన్ (వరక),ఈ పోటీలతో ప్రగడపుట్టుగ క్రీడాకారులు సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో ప్రతిభ చాటి విజయాలు సాధించారు. క్రీడాకారుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంతోపాటు, పాతతరం క్రీడాకారుల సేవలను గుర్తుచేసుకునేందుకు ఈ పోటీలు వేదికగా నిలిచాయి. ఈకార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర యువజన సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, కిషన్‌తోపాటు వరప్రసాద్, సుధాకర్, శంకర్రావు, రమేష్, భూషణరావు, కూర్మయ్య, రాజు, మన్మధరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ మేయర్ పీఠం స్థానికులకే దక్కాలి



**విజయనగరం , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ):** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) మేయర్ పదవిని విశాఖకు చెందిన స్థానికులకే కేటాయించాలని తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ డిమాండ్ చేశారు. విశాఖ నగర ప్రజల మనోభావాలు, స్థానికుల ఆకాంక్షలను గౌరవిస్తూ మేయర్ అభ్యర్థి ఎంపిక జరగాలని ఆయన స్పష్టం చేశారు. స్థానికేతర వ్యక్తిని మేయర్ అభ్యర్థిగా ప్రకటిస్తే ప్రజల మద్దతుతో ప్రజాస్వామ్యబద్ధంగా తీవ్రంగా వ్యతిరేకించి, ఎన్నికల్లో తప్పకుండా ఓడిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను విజయనగరంలో ఆయన నివాసంలో గురువారం మధ్యాహ్నం కలిసి వినతిపత్రం అందజేసిన బి.వి.రామ్, విశాఖ నగర భవిష్యత్తు, అభివృద్ధి, ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మేయర్ పదవి కేవలం రాజకీయ నియామకం కాదని, విశాఖ ప్రజల ఆశయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతున్న మహానగరమని, పోర్టు, ఉక్కు పరిశ్రమ, ఐటీ, పర్యాటకం, విద్య, ఆరోగ్య రంగాల్లో కీలక కేంద్రంగా ఎదుగుతోందని అన్నారు. ఇలాంటి నగరాన్ని సమర్థవంతంగా నడిపించాలంటే స్థానిక సమస్యలు, వార్డుల అవసరాలు, ప్రజల జీవన విధానంపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడే మేయర్‌గా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజలతో అనుబంధం లేని నాయకులుకి మేయర్ బాధ్యతలు అప్పగిస్తే ప్రజల ఆశలు నెరవేరే అవకాశం ఉండదని పేర్కొన్నారు. విశాఖ ప్రజల అభిప్రాయాన్ని గౌరవించడం అన్ని రాజకీయ పార్టీల బాధ్యత అని అన్నారు. స్థానికేతర నాయకుడిని మేయర్ అభ్యర్థిగా ప్రకటిస్తే అది విశాఖ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్లేనని వ్యాఖ్యానించారు.

# బూడి ముత్యాలనాయుడు తల్లి అమ్మనమ్మ అంత్యక్రియలు - తారువలో కన్నీటి వీడ్కోలు, వేలాదిగా తరలివచ్చిన నాయకులు



**దేవరాపల్లి , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ):** మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్సీపీ శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ బూడి ముత్యాలనాయుడు మాతృమూర్తి బూడి అమ్మనమ్మ (88) అంత్యక్రియలు గురువారం తారువ స్మశాన వాటికలో కుటుంబ సభ్యుల అశ్రునయనాల మధ్య నిర్వహించారు.మాతృమూర్తి పార్థివ దేహం వద్ద మాజీ డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు సహా కుటుంబ సభ్యులంతా కన్నీటి పర్యంతమయ్యారు. సాంప్రదాయబద్ధంగా ముత్యాలనాయుడు తన తల్లికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.అమ్మనమ్మను కడసారి చూసేందుకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాతో పాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి వైఎస్సార్సీపీ నాయకులు తరలివచ్చారు. మాడుగుల నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, అభిమానులు వేలాది మంది తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దీంతో తారువ పరిసరాలన్నీ జనసమూహంతో కిక్కిరిసాయి.అంత్యక్రియలకు మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యేలు పెట్ల ఉమాశంకర్ గణేష్, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఉమ్మడి విశాఖ జెడ్పీ మాజీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, మాడుగుల నియోజకవర్గ ఇంచార్జ్ పైలా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, మాజీ కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కళ్ల నాయుడుబాబు, గండి రవికుమార్, ప్రముఖ న్యాయవాది డేవిడ్ తదితర నాయకులు, అధికారులు హాజరై పూలమాల వేసి నివాళులర్పించి, ముత్యాలనాయుడు కుటుంబాన్ని పరామర్శించారు.అలాగే పలువురు మాజీ మంత్రులు, రాష్ట్ర పార్టీ నాయకులు, ఉన్నతాధికారులు ఫోన్ ద్వారా అమ్మనమ్మ మృతికి సంతాపం వెలిబుచ్చారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా,ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యం : అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్

## - ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే అనర్హత వేటుతో పాటు కఠిన క్రిమినల్ కేసులు
## - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ సమగ్ర సమీక్ష

**అనకాపల్లి , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ):** అనకాపల్లి జిల్లాలో త్వరలో జరగనున్న పట్టణ, స్థానిక సంస్థల ఎన్నికలను నూరు శాతం పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే పోలీసు శాఖ ధ్యేయమని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (Model Code of Conduct) అమల్లోకి వచ్చిన నేపథ్యంలో, గురువారం జిల్లా పోలీసు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, సబ్ డివిజన్ డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్షేత్రస్థాయి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు: సెన్సిటివ్ ప్రాంతాలపై ప్రత్యేక నిఘా: జిల్లాలోని హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్, నార్మల్ ప్రాంతాలను గుర్తించి, గత ఎన్నికల్లో జరిగిన నేరాలు, ఘర్షణల చరిత్ర ఆధారంగా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి. రౌడీషీటర్లపై బైండోవర్లు: సమస్యాత్మక వ్యక్తులు, పాత నేరస్థులు, రౌడీషీటర్లపై ఎవరినీ మినహాయించకుండా వెంటనే బైండోవర్ చర్యలు తీసుకోవాలి. ఎన్‌బీడబ్ల్యూల అమలు: పెండింగ్‌లో ఉన్న నాన్-బెయిలబుల్ వారంట్లను (వీడీఓం) త్వరితగతిన ఎగ్జిక్యూట్ చేయాలి. ఆయుధాల డిపాజిట్: లైసెన్స్ ఆయుధాలను వెంటనే పోలీసు స్టేషన్లలో డిపాజిట్ చేయించాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ పెంపు: ఎంసీసీ నిబంధనలకు అనుగుణంగా విగ్రహాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించడం లేదా కప్పివేయడం చేయాలి; తనిఖీలను విస్తృతం చేసి పోలీసు పహారా కంటికి కనిపించేలా పెంచాలి.తక్షణ స్పందన: ఎన్నికల విధుల్లో పూర్తి అధికారాలు ఉంటాయని, ఏవైనా సంఘటనలు జరిగితే ఉన్నతాధికారుల ఆదేశాల కోసం వేచిచూడకుండా తక్షణమే చట్టప్రకారం బాధ్యులపై నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవాలి. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు పాటించాల్సిన కీలక నిబంధనలు – ఉల్లంఘిస్తే చర్యలు: ర్యాలీల సమన్వయం: వేర్వేరు పార్టీల అభ్యర్థులు ఒకే సమయంలో, ఒకే మార్గంలో ర్యాలీలు నిర్వహించరాదు. ముందస్తు సమాచారం అందించి నిర్దేశించిన సమయాల్లోనే వెళ్లాలి. ఘర్షణలకు దిగితే అల్లర్లు , ప్రభుత్వ విధులకు ఆటంకం కింద తక్షణమే అరెస్ట్ చేస్తారు.

### 48 గంటల ముందే అనుమతి తప్పనిసరి:

సభలు, ర్యాలీలు, రోడ్ షోలకు 48 గంటల ముందే పోలీసు అనుమతి పొందాలి. ప్రచార వాహనాలకు పాస్ తప్పనిసరి. అనుమతి లేని వాహనాలను ఎన్నికలు ముగిసే వరకు సీజ్ చేస్తారు.

### మైకుల వినియోగ పరిమితులు:

ఉదయం 06:00 నుండి రాత్రి 10:00 గంటల వరకు మాత్రమే మైకులు వాడాలి. ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ప్రార్థనా మందిరాల వద్ద (సైలెంట్ జోన్లు) మైకులు నిషిద్ధం. ఉల్లంఘిస్తే సౌండ్ సిస్టమ్స్, వాహనాలు సీజ్ చేయబడతాయి.

### ప్రలోభాలపై ఉక్కుపాదం (నగదు, మద్యం పంపిణీ):

ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం, నగదు, బహుమతులు పంపిణీ చేయడం తీవ్రమైన నేరం. పట్టుబడితే ఎన్నికల కమిషన్‌కు నివేదించి అభ్యర్థిత్వాన్ని రద్దు (అనర్హత వేటు) చేయిస్తారు. అక్రమ రవాణాదారులపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేస్తారు.

### రూ.50,000 పైబడి నగదు రవాణాపై ఆంక్షలు:

సరైన ఆధారాలు, పత్రాలు లేకుండా రూ.50,000 కంటే ఎక్కువ నగదు గానీ, విలువైన వస్తువులు గానీ రవాణా చేస్తే తనిఖీల్లో సీజ్ చేస్తారు.

### సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, విద్వేషాలపై నిఘా:



వ్యక్తిగత దూషణలు, కుల-మత విద్వేషాలను రెచ్చగొట్టేలా ఫేక్ న్యూస్, మార్ఫింగ్ ఫోటోలు ప్రచారం చేస్తే ఐటీ చట్టం, సైబర్ క్రైమ్ కింద పోస్ట్ చేసిన వారితో పాటు గ్రూప్ అడ్మిన్‌లపైనా కఠిన కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తారు.

### ఆస్తుల ధ్వంసం -- ఫ్లెక్సీల నిబంధనలు:

ఫ్లెక్సీలు చించడం, దౌర్జన్యాలకు పాల్పడటం నేరం. అనుమతి లేకుండా ప్రైవేట్ ఇళ్లపై, ప్రభుత్వ ఆస్తులపై ప్రచార సామగ్రి ఏర్పాటు చేస్తే పబ్లిక్ ప్రాపర్టీ డిఫేస్‌మెంట్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, ఆ ఖర్చును అభ్యర్థి ఖాతాలో చేరుస్తారు."స్థానిక సంస్థల ఎన్నికలు మన గ్రామాలు, పట్టణాల భవిష్యత్తును తీర్చిదిద్దుతాయి. ఎన్నికలను పండుగ వాతావరణంలో, పూర్తి బాధ్యతాయుతంగా నిర్వహించుకుందాం. గెలవాలనే కసితో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే జీవితాంతం మాయని మచ్చలా క్రిమినల్ కేసులు నమోదవుతాయి. ఓటర్లు ఎటువంటి భయాలు, ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి." : శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్, జిల్లా ఎస్పీ, అనకాపల్లి

### సమాచారం ఁ ఫిర్యాదుల కోసం:

ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, డబ్బు/మద్యం పంపిణీ, ఓటర్లను బెదిరించడం వంటి సంఘటనలపై ప్రజలు నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. పోలీస్ ఎమర్జెన్సీ నంబర్లు: 100 / 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చు.





# గ్రేటర్ విశాఖ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు

## - స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, పారదర్శక ఎన్నికలకు సమన్వయంతో పనిచేయాలి
## - ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : ఏర్పాట్లపై సమీక్షలో జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ రెండో సాధారణ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని, సొంత నిర్ణయాలకు తావివ్వకుండా ప్రతి అధికారి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జేసీ జి. విద్యాధరి తదితర అధికారులతో కలిసి జీవీఎంసీ ఎన్నికల సన్నద్ధత, భద్రతా ఏర్పాట్లు, వ్యయ పర్యవేక్షణ, పోలింగ్, కౌంటింగ్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలోని 120 వార్డుల్లో 1,990 పోలింగ్ కేంద్రాలను 778 ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 18,37,901 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, ఎన్నికల నిర్వహణలో సుమారు 8,000 మంది అధికారులు, సిబ్బంది భాగస్వాములు కానున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని, విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని ఆదేశించారు. వచ్చే ఆదివారం నాటికి అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన పూర్తి చేయాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, షేడ్, విద్యుత్ సౌకర్యం, సీసీ కెమెరాలు తదితర ఏర్పాట్లు ముందుగానే చేపట్టాలన్నారు. నోడల్, జోనల్ అధికారులు క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే నివేదించి పరిష్కరించాలని చెప్పారు. ప్రైవేట్ భవనాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల యజమానులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లయితే, నిబంధనల ప్రకారం ప్రత్యామ్నాయ భవనాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వీడియో గ్రఫీ, వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు, సిబ్బందికి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లకు తమ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, తొలి శిక్షణ సమయంలో ఎన్నికల సిబ్బంది నుంచి ఫారం-22లను స్వీకరించి, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పక్కాగా చేపట్టాలన్నారు. ఎన్నికల విధుల నుంచి ఎవరికీ మినహాయింపు ఉండదని స్పష్టం చేశారు. పోలింగ్ కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు, ఇతర ఎన్నికల సామగ్రి పంపిణీ, తరలింపు, భద్రపరిచే ప్రక్రియలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బ్యాలెట్ పత్రాల వర్గీకరణ, తరలింపు వంటి కీలక ప్రక్రియలను వీడియో చిత్రీకరించాలని, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణలో నిర్దేశిత విధానాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

### సున్నిత పోలింగ్ కేంద్రాల్లో పటిష్ఠ భద్రత

హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, ఇతర పర్యవేక్షణ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ క్రమంలో పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ జీవీఎంసీ ఎన్నికల బందోబస్తు కోసం 6,548 మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. నగరంలో, నగర పరిసర ప్రాంతాల్లో భద్రతా సిబ్బంది నిరంతరం నిఘా ఉంచుతామని, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రత కల్పిస్తామని వివరించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తూ, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

### ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై నిరంతర నిఘా

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొత్త పనులకు మంజూరులు ఇవ్వడం, టెండర్లు పిలవడం వంటి చర్యలు చేపట్టరాదని, ఓటర్లను ప్రభావితం చేసే కార్యకలాపాలకు అనుమతించరాదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఎలాంటి చర్యలు జరగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన అనుమతుల జారీ కోసం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం, జోనల్ స్థాయిలో సింగిల్ విండో కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రోజువారీ నివేదికలు సమర్పించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సర్వైలెన్స్ బృందాలు తమ పరిధిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై నిరంతరం నిఘా ఉంచి, ఎన్నికల సంఘం నిర్దేశించిన వ్యయ పరిమితులు, నిబంధనలు అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల సంఘం మాన్యువల్‌ను అనుసరించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలు తీసుకోరాదన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### అన్ని రకాల జాగ్రత్తలూ తీసుకొని ముందుకెళ్తున్నాం : జీవీఎంసీ కమిషనర్

ఎన్నికల నిర్వహణకు అన్ని రకాల జాగ్రత్తలూ తీసుకొని ముందుకెళు_న్నామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న రిసెప్షన్ కేంద్రం, స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియను ఐదు రౌండ్లలో పూర్తి చేసేలా అవసరమైన టేబుళ్లు, సిబ్బంది, ఇతర సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేస్తున్నామని చెప్పారు. స్ట్రాంగ్ రూముల నుంచి కౌంటింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలను తరలించే సమయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకున్నామన్నారు. మేయర్ అభ్యర్థికి రూ.40 లక్షలు, కార్పొరేటర్ అభ్యర్థికి రూ.15 లక్షల వ్యయ పరిమితి ఉన్నందున, అభ్యర్థుల ఖర్చులను నిబంధనల మేరకు నమోదు చేసి పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎన్నికల నిర్వహణ కోసం 201 రూట్లు, 239 రూట్ అధికారులు, 67 సెక్టోరల్ అధికారులు, 11 మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలు, 11 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 20 సర్వైలెన్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎన్నికల వ్యయ పర్యవేక్షణకు 21 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు రమేష్, రమణమూర్తి, వర్మ, నల్లనయ్య, సత్యవేణి, మేయర్ ఎన్నికల ఆర్వో దయానిధి, సీసీపీ ప్రభాకర్‌తో పాటు పోలీసు, జీవీఎంసీ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**విశాఖపట్నం , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వ వెబ్‌సైట్లు, కార్యాలయాలు, ప్రకటనల్లో రాజకీయ నాయకుల ఫొటోలు, సందేశాలు తొలగించాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల రెండో సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించేలా నిబంధనలను నిష్పక్షపాతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్లు: ప్రభుత్వ వెబ్‌సైట్లలో మంత్రులు, రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫొటోలు, పేర్లు, సందేశాలను తక్షణమే తొలగించాలి లేదా కప్పివేయాలి. ప్రభుత్వ ప్రకటనలు, హోర్డింగ్‌లు: ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లు, ప్రకటనల్లో రాజకీయ నాయకులు లేదా రాజకీయ పార్టీల ప్రచారానికి సంబంధించిన ఫొటోలు, పేర్లు, పార్టీ గుర్తులు ఉంటే వెంటనే తొలగించాలి. ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలు: ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలు, వాటి పరిసరాల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మంత్రులు, క్రియాశీల రాజకీయ నాయకుల ఫొటోలను ప్రదర్శించకూడదు. నిబంధనల ప్రకారం మినహాయింపు ఉన్న జాతీయ ప్రముఖులు, చారిత్రక ప్రముఖుల చిత్రాలను తొలగించాల్సిన అవసరం లేదు. రాజకీయ నాయకుల విగ్రహాలు: రాజకీయ పార్టీల నాయకుల విగ్రహాలను ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనల మేరకు పూర్తిగా కప్పివేయాలి. విద్యుత్, నీటి బిల్లులు: ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న సమయంలో జారీ చేసే విద్యుత్, నీటి తదితర వినియోగ బిల్లులపై రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీల ఫొటోలు, సందేశాలు, చిహ్నాలు ముద్రించకూడదు. నిబంధనల అమలు: సంబంధిత శాఖల అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, వెబ్‌సైట్లు, ప్రకటనలు, హోర్డింగ్‌లను వెంటనే పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా అవసరమైన చర్యలు చేపట్టాలి.

# స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన పార్టీ కసరత్తు

## బలమైన అభ్యర్థులనే ఎంపిక చేయాలని నిర్ణయం



**పాయకరావుపేట , అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ కో ఆర్డినేషన్ కమిటీ సన్నాహక సమావేశం గురువారం నక్కపల్లిలోని సుబ్బరామి రెడ్డి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశానికి పార్టీ అనకాపల్లి జిల్లా సమన్వయకర్తలు పివిఎస్ఎన్ రాజు, ఎం సన్యాసి నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమైన అభ్యర్థులనే ఎంపిక చేయాలని ఈ సమావేశంలో పార్టీ నేతలు నిర్ణయించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త బోడపాటి శివదత్ మాట్లాడుతూ... జనసేన పార్టీ సీనియర్ నాయకులు గెడ్డం అప్పారావు (బుజ్జి), తోట నగేష్‌లతో పాటు యువకుడైన తనకు సమన్వయకర్తగా అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో బలమైన జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై సమావేశంలో చర్చించారు. అనంతరం నూతనంగా నియమితులైన ఇద్దరు జిల్లా సభ్యులతో పాటు 32 మంది నిర్వాహక్ దళ్ సభ్యులు, ఐదుగురు సపోర్ట్ టీం సభ్యులను పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.

